పార్టీ సభ్యత కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

3లో

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 28 ఫిబ్రవరి, 2025 4 పేజీలు

పది పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించండి

డిఇఓ బాలాజీ రావు

విశాలాంధ్ర-మనుబోలు: మార్చి నెల 17 నుండి నిర్వహించే టెన్త్ పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిఇఓ బాలాజీరావు తెలిపారు. గురువారం ఆయన మనుబోలు ఎంఈఓ కార్యాలయం జడ్పీ హైస్కూల్ తనిఖీల్లో భాగంగా విచ్చేసి మీడియాతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో 174 సెంటర్లను గుర్తించామని, ఈ విషయమై ఈనెల 20, 21, 22 తేదీల్లో హెచ్ఎం ఇన్విజిలేటర్లకు చే అవగాహన సదస్సు 4 డివిజన్లో వారీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈసారి పది పరీక్షల్లో రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్ విద్యార్థులు కూడా పది పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ పది పరీక్షలు రాసే 24 సెంటర్లలో ఐదు ఫ్లయింగ్ స్వాట్లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 33443 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎగ్జామినేషన్ సెంటర్లో వైద్య, పోలీస్, విద్యుత్ సహాయం కోరమని పేర్కొన్నారు. ముఖ్యంగా కరెంటు కోతలు లేకుండా చూడాలని పోలీసు వారు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా వైద్య సిబ్బంది శిబిరాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉండాలని సూచించాం అన్నారు. అదేవిధంగా ఎగ్జామినేషన్ సెంటర్ సమీపంలో జిరాక్స్ సౌకర్యం లేకుండా చేయాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు 9:30 గంటల నుండి 12:45 వరకు నిర్వహించడం జరుగుతుందని 174 సెంటర్లలో సజావుగా పరీక్షలు సాగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎంఈఓ 2 రమేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 600 మంది విద్యార్థులకు పైగా పది పరీక్షలు రాస్తున్నారని వారికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలు సెంట్రల్ గా కేటాయించడం జరిగిందని తెలిపారు. హెచ్ఎమ్ డేవిడ్ ఎంఈఓ సిబ్బంది రమేష్, శేషు తదితరులు ఉన్నారు.

అవినీతిరహిత కోవూరుకు కట్టుబడివున్నాం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. డివైడర్ల మధ్య మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి టిడిపి కూటమి పార్టీల నాయకులు బ్రహ్మరథం పట్టారు. సభా వేదిక వరకు గ్రీన్ కార్పెట్ పరిచి మార్గ మధ్యలో పూలు వెదజల్లుతూ అభిమానం చాటుకున్నారు. తేజా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డివైడర్ మధ్య మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఓ మొక్క నాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సామాజిక సేవ కోసం నిధులు వెచ్చిస్తున్న తేజా డెవలపర్స్ ను ఆదర్శంగా తీసుకొని బుచ్చి పట్టణ అభివృద్ధిలో రియల్టర్లు భాగస్వాములు కావాలని కోరారు. ఎవరికి భయపడకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని బుచ్చి ప్రాంత రియల్టర్లకు ఆమె సూచించారు. బుచ్చి పట్టణ వాసుల చిరకాల కలగా మిగిలిన మార్కెట్ నిర్మాణం తనకెంతో సంతోషాన్ని యిచ్చిందన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత, వివాద రహిత కోవూరు సాధనకు కట్టుబడి వున్నానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. లేని అవినీతిని భూతద్దంలో చూపించి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని వైసిపి నేతలను హెచ్చరించారు. తమ మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దని హితవు పలికారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ బాలకృష్ణ, ఎంపిడిఓ శ్రీహరి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీ కాంతమ్మ, తాళ్ల వైష్ణవి, రహమత్ బాషా, బెలూం మల్లారెడ్డి టిడిపి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రాచూరు సత్యనారాయణ, టిడిపి నాయకులు మోర్ల మురళి, ఏటూరి శివరామకృష్ణారెడ్డి, వింజం రామానాయుడు, షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 గోడ ప్రతులను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: వికసిత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ 2025ను జిల్లా స్థాయిలో నిర్వహించడానికి వి.ఎస్.యు ఎన్.ఎస్.ఎస్ నెహ్రూ యువ కేంద్రం, నెల్లూరు కు కేంద్ర ప్రభుత్వం బాధ్యతను అప్పగించిందని వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ 2025కు సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, యువకులు తమ ఆలోచనలు, దేశాభివృద్ధికి సంబంధించి తమ ప్రణాళికలను పంచుకునేందుకు నేషనల్ యూత్ పార్లమెంట్ 2025 ఒక మంచి వేదికగా మారుతుందని, అందరూ దీన్ని ఓ గొప్ప అవకాశంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల విద్యార్థులు 'మై భారత' పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని, 'వికసిత్ భారత్' పై తమ ఆలోచనలను ఒక నిమిషం నిడివి గల వీడియో రూపంలో చిత్రీకరించి అప్లోడ్ చేయాల్సిందిగా సూచించారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మందిని ఎంపిక చేసి, జిల్లా స్థాయిలో "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అనే అంశంపై మూడు లేదా నాలుగు నిమిషాలు మాట్లాడేఅవకాశంకల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వం నియమించిన ఐదుగురు జ్యూరీ మెంబర్స్, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, అందులో అత్యుత్తమంగా ప్రదర్శన కనబరిచిన 10 మందిని ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయిలో యూత్ పార్లమెంట్‌కు పంపిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో తమ ఆలోచనలను వెల్లడించేందుకు జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పిస్తారని వివరించారు.జిల్లాలోని విద్యార్థినీ - విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైస్ ఛాన్సలర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ కే సునీత, ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.బి. సాయినాథ్ డాక్టర్ డా. పి.వి.సుబ్బా రెడ్డి, పిఆర్ఓ డాక్టర్ నీల మణికంఠ పాల్గొన్నారు.

సర్వేల పేరుతో విధులకు గైర్హాజరు

విశాలాంధ్ర-అనంతసాగరం: అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికి ఇష్టానుసారంగా హాజరావుతున్నారని అధికారుల తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం 11 గంటలు అవుతున్న లింగంగుంట ఆర్బీకే కార్యాలయానికి ఉద్యోగులు రాని ఘటన గురువారం అనంతసాగరం మండలం లింగంగుంట ఆర్బీకే లో చోటు చేసుకుంది. ఏ సమయానికి వస్తారో ఏ సమయానికి వెళ్తారో తెలియక ప్రజలు కార్యాలయం ముందు కూర్చుని నిరీక్షించి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సర్వేలు, ఇతరత్రా పనులు ఉంటే కార్యాలయం రిజిస్టర్లు నమోదు చేసి ప్రజలకు తెలిసేటట్లు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ విషయంపై స్థానిక లింగంగుంట అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్ర ను అడుగగా రకరకాల సర్వే లు ఉండడం వల్ల,మరియు ఉదయం ఫీల్డ్ వర్క్‌లు ఉండడం వల్ల ఉదయం రైతులకు అందుబాటులో ఉండడం కష్టతరం అవుతుందని అనంతసాగరం, బెడుసుపల్లి, లింగంగుంట, ఇనగలూరు, గార్లదిన్నెపాడు, వెంగంపల్లి, గ్రామాలకు చెందిన రైతులు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 8గంటలవరకు లింగంగుంట రైతుసేవా కేంద్రంలో అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని మండల ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర-నెల్లూరు: స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పై నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించంమని మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి నియోజక వర్గం లోని అన్ని మండలాల్లో ఉచిత వైద్యం మహిళలకు యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు బడుగు బలహీనవర్గాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ దే అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే పై అవినీతి ఆరోపణ చేయడం కాదని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు రేషన్ బియ్యం అంట కట్టడం సిగ్గుచేటు అన్నారు. స్వచ్ఛందంగా రూ.100 పార్టీలకతీతంగా తెదేపా సభ్యత్వం స్వీకరించారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక నిరాహార ఆరోపణలు కొందరు పనికట్టుకుని చేస్తున్నారని ధ్వజమెత్తారు ఇప్పటికైనా ఎమ్మెల్యే కాకర్ల చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మట్ల లక్ష్మయ్య తెదేపా నాయకులు సత్తెనపల్లి శ్రీరాములు అల్లూరి జ్యోతి అంకయ్య నారాయణ మట్ల వెంకటేష్ రామయ్య కాంతారావు గాజుల బాబు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో పేదలకు అందని వైద్యం

విశాలాంధ్ర-కావలి: కావలి ఏరియా వైద్యశాలలో పేదలకు వైద్యం అందటం లేదని పర్యవేక్షించాల్సిన కమిటీ సభ్యులు చూస్తూ ఉంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుండ్లపల్లి మురళి యాదవ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం పేదలకి మెరుగైన వైద్యం అందించాలని కృషి చేస్తుంటే, అలానే కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి కూడా పేదలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా కావలి ఏరియా హాస్పిటల్ లో పేదలకు వైద్యం అందటం లేదన్నారు. బుధవారం నాకు ఆర్యోగం బాగోలేక ఎమర్జెన్సీగా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్ళాల్సి వెళ్లానని అక్కడ సెక్యూరిటీ సిబ్బంది నా పట్ల దురుసుగా ప్రవర్తించి నాతో వాదనకు దిగారని తెలిపారు. బాగోలేక హాస్పిటల్ కి వెళితే అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా అక్కడ చూస్తూ ఉన్నారే కానీ వారు కూడా సెక్యూరిటీ వారిని మందలించలేదన్నారు. అలానే డాక్టర్లు కూడా తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్నారని ఎమర్జెన్సీగా బాగా లేకపోయినా టాబ్లెట్లు ఇచ్చేందుకు కూడా మీరు అక్కడికి వెళ్ళండి, ఇక్కడికి వెళ్ళండి అంటూ తిప్పుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కావలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కానీ ఆయన ఆశయాలకు ప్రభుత్వ హాస్పిటల్ లో కమిటీ సభ్యులు తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న మాలాంటి వారికే అలా జరుగుతుంటే పేదల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఈ విషయాలను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఇప్పటికైనా హాస్పిటల్ కి వచ్చే పేదల పట్ల వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం: కేశవ చౌదరి

విశాలాంధ్ర-అనంతసాగరం: సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తొలిసారిగా అతిథి గృహంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ భద్రత విషయంలో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడతానని మరలా ప్రాజెక్టును సందర్శిస్తానని ఆయన అన్నారు. సోమశిల ప్రాజెక్టు లో ఖాళీగా ఉన్న పోస్టులు గుర్తించి ఔట్సోర్సింగ్ ద్వారా నియమిస్తామని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారులు సమయపాలన పాటించడం లేదని ఫిర్యాదులు అందాయని ఈ విషయం మంత్రి ఆనం దృష్టికి వెళ్లిందని ఆయన అన్నారు. సమయపాలన పాటించకపోతే ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా పనిచేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు కూడా ఆదేశించామని తెలిపారు. ప్రాజెక్టు కాలనీలో జంగిల్ క్లియరెన్స్, మరమ్మత్తులు, ఆశ్రమం నుంచి శివాలయం వరకు నూతన తారు రోడ్డుకు ప్రతిపాదనలు పంపియాలని సోమశిల ప్రాజెక్టు అధికారులను కోరమన్నారు. చివరి ఆయకట్టు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర ధర్మాదాయ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ప్రాజెక్టుకు ఈ దుస్థితి పట్టిందని కాలువల్లో పూడికతీత పనులు జరగలేదని ప్రస్తుతం విద్దూరంగా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం గత ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు జంజం నారాయణ, సుంకర వెంకటసుబ్బయ్య, శాఖమూరి సుబ్బారావు, కమ్మ ప్రభాకర్ నాయుడు, కంటే శ్రీనివాస్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు : వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ నందు వెలసియున్న శ్రీ అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్వామి అమ్మవార్లకు విశేష పూజల అనంతరం కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగిందిభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులుతీర్చుకుని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి విచ్చేసి అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు తాళ్లపాలెం మాల్యాద్రి, అనసూయమ్మ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికినారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని స్థానికులు వైభవంగా నిర్వహిం చడమే కాకుండా పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టడం గొప్పవిషయం అన్నారు. ప్రజలందరిపై ఆ మహా శివుని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ వ్యవస్థాపకులు, కమిటీ సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం, ఈ కార్యక్రమాల్లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన AVANSE FINANCIAL SERVICE వారిసూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలు ఆస్తి కంచర్ల వెంకటకృష్ణయ్య గారి కుమారుడు అభిలాష్ గారు ది.10-02-2023న విక్రయ దస్తావేజు నెం. 711/ 2023గా బుచ్చిరెడ్డిపాలెం యస్.ఆర్.ఓ. ద్వారా అక్కలరెడ్డి కొండారెడ్డిగారి కుమారుడు రామసుబ్బారెడ్డి గారి నుండి క్రయం పొంది ఆ తదాది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఆస్తి అని, సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులలో ఒక లింకు విక్రయ దస్తావేజు 1378/2004గల దస్తావేజులో తప్పులు దొర్లడం వలన సదరు తప్పులను సవరణ చేయుచూ ది.31-03-2018న సవరణ దస్తావేజు నెం.1823/2018గా సదరు రామ సుబ్బారెడ్డి గారు మరియొక దస్తావేజును పొందియున్నారని అట్టి దస్తావేజులలో ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం.1378/2004 ది.11-08-2004న రిజిస్టర్‌కాబడిన దస్తావేజు పోయినదని,సదరువిషయమై అక్కిరెడ్డి రామసుబ్బారెడ్డి గారు బుచ్చిరెడ్డిపాలెం పోలీసు వారికి ఫిర్యాదుచేసి వారి వద్ద నుండి ది.02-03-2020న నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.1520392260220గా పొంది యున్నారని తెలిపి నాక్లయింటును ఋణము కొరకు సంప్రదించి యున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజుల లోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు సదరు కంచర్ల అభిలాష్ గారికి ఋణంమంజూరు చేసెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డి॥, ఇలాకా బుచ్చిరెడ్డిపాళెం సబ్.డి॥లో చేరిన బుచ్చిరెడ్డిపాళెం రెవెన్యూ(మం)లోని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ ఏరియాలోని వవ్వేరు మజరా బుచ్చిరెడ్డిపాళెం గ్రామంలో 6వ వార్డు, 10వ బ్లాకు, బలరాంనగర్ యేరియాలో డోరు.నెం. బి10-14-1రు, సమీపంలో సర్వే నెం.228, 229/2ఎ, 229/2బి, 245/ఎ, 245/బి, 245/సి చ.గ.462 1/2లు ఖాళీ స్థలమునకు **హద్దులు:తూర్పు:**దొడ్ల వరదారెడ్డి వగైరాల రైస్ మిల్లు ప్రహరీ గోడ, **దక్షిణం:** పంచాయితీ స్థలం,**పడమర:**అక్కలరెడ్డి రామ సుబ్బారెడ్డి స్థలం, **ఉత్తరం:** రోడ్డు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. 4టి.హెచ్.3, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9441249798
విజయవాడ తేది: 27-02-2025

ఇంగ్లీష్ గ్రామర్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు వితరణ

విశాలాంధ్ర-కావలి: రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవీన్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో..విశ్వశాంతి ఉన్నత పాఠ శాల కావలి నందు వివిధ పాఠ శాలలలోని 8, 9,10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కావలి ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కర్నాటి రోహిత్, అధ్యక్షులుగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష, గౌరవ అతిధులుగ విశ్వశాంతికరెస్పాండెంట్ డీవీ. రమణయ్య, విశ్రాంత ఉపతాసిల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు రఘునందనరావు హాజరైనారు. వక్తలు ప్రసంగిస్తూ... అంతర్జాతీయ స్థాయిలో అనుసంధాన భాషగా ఇంగ్లీష్ చక్కగా మాట్లాడాలి అంటే ఇంగ్లీష్ వ్యాకరణాన్ని అభ్యసించాలి. ఈనేపథ్యంలో.. ప్రసాద్ రావు వారి స్వర్గీయ రత్నమ్మ పేరు మీద వ్యయప్రయాసలతో, ఆంగ్లము గణిత శాస్త్రం లలో..విద్యార్థులకు టెస్ట్ లు నిర్వహించి విద్యార్థులకు ఇటువంటి మంచి కార్యక్రమములు చేస్తు ప్రైజెస్, ప్రశంసా పత్రములు ఇస్తు ప్రోత్సాహిస్తున్నారని, వారికి అభినందనలు తెలుపు తున్నామన్నారు. విజేతలు... మొదటి ప్రైజ్ 90శాతం మార్కులతో ఇద్దరికీ. దివ్యాంజలి, 8త్ వార్డ్ మునిసిపల్ ఉన్నతపాఠశాల, కావలి. ప్రణీత్, నలంద ఉన్నత పాఠ శాల కావలి, రెండవ ప్రైజ్ ఎండీ. నిహాల్ 86శాతం మినర్వ ఉన్నత పాఠశాల కావలి మూడవ ప్రైజ్ ఇద్దరికి 84 శాతం జి.శాంతి వర్ధన్ మునిసిపల్ ఉన్నత పాఠశాల, కావలి, సిహెచ్. జస్వంత్ జయఉష ఉన్నత పాఠశాల, కావలి వారు ప్రైజెస్ పొందారు. వీరికి రైటింగ్ పాడ్స్, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకములు, మెమెంటోలు, ప్రశంసా పత్రములు ముఖ్య అతిథి ద్వారా అందచేయడమైనది. ప్రోత్సాహక బహుమతులుగా 17 మంది విద్యార్థులకు గిఫ్ట్స్, సర్టిఫికెట్స్ మెమెంటోలు అందచేయడమైనది. తదుపరి స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకం రచయితలు షేక్. గయాజ్, వారి తండ్రి ఖాదర్ బాషలకు ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. తదుపరి గ్రామర్ పుస్తకములు ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయడమైనది.

అంధుడికి చూపును ప్రసాదించిన సంయుక్త సేవా సంస్థ

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, వరిణి గ్రామానికి చెందిన అంధుడు పాటూరు ధనుంజయ్యకి సంయుక్త సేవా సంస్థ జీవన జ్యోతి విభాగం ద్వారా సంస్థ సభ్యులు నేలపాటి. వెంకట రమేష్, శాంతి వర్ధన్, ఒట్టూరు. శ్రీనివాసులు, నల్లపరెడ్డి సాయి సౌమ్య రెడ్డి, లంకపల్లి.శ్రీనివాసరావు, వాకాటి మహేంద్ర – శ్రీదేవి దంపతులు, గంధం. ప్రసన్నాంజనేయులు, ఎం వి ఎన్ ప్రసాద రావు, అంజాద్ ఆలీ సహకారంతో నెల్లూరు శ్రీ శిరిడీ సాయి రూరల్ వెల్ఫేర్ అండ్ మెడికల్ ఫౌండేషన్ నందు కంటి ఆపరేషన్ చేయించి చూపును ప్రసాదించడ జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ అంధుడు ధనుంజయ్య కి గత 12 సంవత్సరాల క్రితం నుంచి రెండు కళ్ళు కనిపించకుండా పోయాయని ఆపరేషన్ చేయించుకునే స్థోమత లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని తమ యొక్క సంస్థ సభ్యులకు తెలియజేశామని, తమ యొక్క సంస్థ సభ్యులు ఆర్థిక సహాయం అందజేయడంతో ధనుంజయ్య కి ఆపరేషన్ చేయించానని తెలిపారు. ఈ సందర్భంగా ధనుంజయ్య గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన తమ యొక్క సంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఇది మొదటి నేత్రదానం అని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ జీవన జ్యోతి విభాగం ద్వారా అంధులక ఆపరేషన్లు చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. అంధుడు ధనుంజయ్య మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి తన రెండు కళ్ళు కనిపించకుండా పోయాయని అప్పటి నుంచి ఎన్నో కష్టాలు పడ్డానని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ సురేంద్రకు, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది.
సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏముంటే అది', 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.
మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. నం.	ఎకౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	LP0000000080434 నాగళ్ల పద్మ (రుణగ్రహీత), నాగళ్ల వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత)	డిమాండ్ నోటీసు తేదీ: 19-06-2023 & మొత్తం 12-06-2023 నాటికి రూ.961606 + వడ్డీ, వ్యయం వగైరా & 06-12-2024	ఎస్.నం.174, గ్రద్దగుంట జి.పి, గ్రద్దగుంట కొత్తూరు గ్రామం, వార్డ్ నం.07, అసెస్‌మెంట్ నం.173, అల్లూరు మండలం, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -524315.	రూ.1663200/- రూ.166320/-	31-03-2025 సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 29-03-25 సా.5:00 గం. వరకు. 17-03-2025

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది.ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్-2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/ 9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net.
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి – నీలపల్లి రాజు రెడ్డి సంప్రదించు నం.: 9949600034

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 28.02.2025 అధీకృత అధికారి
ప్రదేశము : నెల్లూరు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

మునిమోక్షితకి అండగా నిలబడ్డ కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: ఇటీవ తీవ్ర అనారోగ్య పాలైన కావలి పట్టణానికి చెందిన సైదపేట, మునిమోక్షిత అతి చిన్న వయసులో తలసేమియా మేజర్‌తో బాధపడుతూ ఇటీవలే చెన్నైలోని హాస్పిటల్ నందు అడ్మిట్ అవడం జరిగింది- శస్త్రచికిత్స అవసరమని అక్కడి వైద్యులు సూచించడం జరిగింది. ఇందుకు 25 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు. వీరు పేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి అంత మొత్తం చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత లేక స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ని ఆశ్రయించడంతో ఎమ్మెల్యే త్వరితగతిన స్పందించి సీఎం సహాయ నిధికి అప్లై చేయించి ఎమ్మెల్యే చొరవతో వెను వెంటనే ఎల్ఓసీ ద్వారా 10 లక్షల రూపాయలను మంజూరుచేయించడం జరిగింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి పాప యొక్క యోగక్షేమాలను తెలుసుకొని,వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ విజయవంతం చేయాలని వైద్యులను కోరడం జరిగింది. సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఇందుపూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్టులో బుధవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరధరామిరెడ్డి, విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం దేవిరెడ్డి శారద ఎనిమిదో వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చారిటబుల్ ట్రస్టు సేవలు అందిస్తున్న ఉచిత వైద్య శాలను, విద్యా తరగతులు,కళ్యాణ మండపం ఆయన పరిశీలించారు. అనంతరం ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి డిఎస్ఆర్ ట్రస్ట్ గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత కుటుంబ సభ్యులు గురించి అన్నదమ్ముల గురించి పట్టించుకోని ఈ రోజుల్లో పేద ప్రజల బాధలను,కష్టాలను, వారి యొక్క అవసరాలని ఆలోచిస్తూ విద్య, వైద్య పరంగా మరియు చదువుకున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, అతి తక్కువ ఖర్చుల్లో పేదవారు వివాహాలు చేసుకొనుటకు కళ్యాణమండపం కట్టి సేవలందించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలిపారు.అలాంటి ఆలోచన ఉన్న దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి కు భార్య అయిన కీర్తి శేషులు దేవిరెడ్డి శారదమ్మ చాలా గొప్ప వారిని ఆమె పేరు మీద ఈ ట్రస్ట్ ను నడపడం గొప్ప విషయం అన్నారు. ఎసిఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నెల్లూరు వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో అల్లూరు పరిసర ప్రాంతాల నుండి 75 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిఎంహెచ్ఒ డా. వి.సుజాత, డా. కట్టా వెంకటేశ్వర్లు, డా. ఆర్.నవీన్, డా. కే.సింధుజ, దేవిరెడ్డి శారదా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ దేవిరెడ్డి దశరధ రామిరెడ్డి, ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ జెట్టి రమేష్, ప్రిన్సిపాల్ శ్రీలతా చౌదరి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జి బండ్ల రామచంద్రా రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మేడ కృష్ణారెడ్డి, కల్లగుంట మధుబాబు నాయుడు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, బుర్ర శ్రీధర్ రెడ్డి, తిరివీది ప్రసాద్, ఏరా రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించిన సభ్యత కార్డు లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. దేశంలో ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బలం తెలుగుదేశం పార్టీకి ఉందని, ఇటువంటి పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ఉండి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా ను కల్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ పిల్లలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నాణ్యమైన విద్యను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ చదలవాడ కొండయ్య చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, వడ్డేళ్ల రవిచంద్ర, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను, షేక్ సలాం ముచ్చు వేణు, మధిర మధు, పులి నాగరాజు ముప్పవరపు వేణు, మంగపాటి శ్రీనివాసరావు దివి శ్రీను, గుమ్మడి బ్రహ్మయ్య, కాకుమాని మాల్యాద్రి మరియు ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఇండియన్ రెడ్‌క్రాస్ క్యాన్సర్ వైద్యాలయంలో గురువారం క్యాన్సర్ అవగాహన సదస్సు రైన్ బౌ స్కూల్ విద్యార్థాలతో జరిగినది. ఈ కార్యక్రమము లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా టి.లక్ష్మి మాట్లాడుతూ రోజు రోజుకీ క్యాన్సర్ పారిన పడేవారు చనిపోయేవారు ఎక్కువ అవుతున్నందున ప్రజలలో అవగాహన కల్పించడం, క్యాన్సర్ ను ఆరంభ దశలోనే కనుగొని పూర్తిగా నయం చేయడం అనునది అందరి బాధ్యత.క్యాన్సర్ కు దోహదపడుతున్న జంక్ ఫుడ్, ఎక్కువ మోతాదులో వాడుతున్న పెస్టిసైడ్స్ గురించి, ఎక్కువగా వాడుతున్న ప్లాస్టిక్స్ గురించి, వైరస్ వల్ల వచ్చే క్యాన్సర్లకు ఇచ్చు వ్యాక్సిన్ ల గురించి' వ్యాయామం యొక్క ప్రాముఖ్యత, అనేక క్యాన్సర్లకు కారణమైన పొగాకు గురించి, ప్రజలలో అవగాహన కల్పించడం అవసరమని, క్యాన్సర్ బారిన పడకుండా సంవత్సరానికి ఒకసారి వివాహిత స్త్రీలు తెల్ల మైలు పరీక్ష, రొమ్ము స్కాన్, పొట్ట స్కాన్ చేయించుకోవలసి ఉన్నది. 40 సంవత్సరాలు దాటిన స్త్రీలు రొమ్ముకు మామోగ్రామ్ ఎక్స్‌రే చేయించుకోవలెను. పురుషులు 40 సంవత్సరాలు దాటినవారు పొట్ట స్కాన్, పిఎస్ఏ రక్త పరీక్ష చేయించుకోవలెను. 9 సంవత్సరాలు పైబడిన బాల బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవలెను. పైజాగ్రత్తలు తీసుకోవడం వలన క్యాన్సర్ రాకుండా నివారించవచ్చును. లేదా ఆరంభ దశలో కనుగొనవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైన్‌బౌ స్కూల్ టీచర్స్ ఆర్.హర్షిత, బి.శిరీష పి. సుష్మా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం.నాగేశ్వర్ రావు క్యాన్సర్ గురించి మాట్లాడుతూ పేషెంట్లకు అటెండర్లకు విద్యార్థులకు క్యాన్సర్ గురించి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ముత్తు క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఐ.భక్తవత్సల రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్లు మోహనాంబ మృదుల పేషెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానం వద్ద బుధవారం రాత్రి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వనాథ స్వామి వారి యొక్క కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.1000 కేజీల ద్రాక్షతో వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ మండపం నిర్మించడం జరిగినది. భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది భక్తులు స్వామి వారి యొక్క కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది రాత్రి 12 గంటల సమయంలో రుద్ర హోమం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం స్వామి అమ్మవార్ల కళ్యాణం. ఉభయ దాతలుగా గుండు బోయిన వెంకటేశ్వర్లు, చాముండేశ్వరి, మేకల యోగేశ్వరరావు, రాధిక దంపతులు వ్యవహరించారు. సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వామివారికి నూతన పట్టు వస్త్రాల సమర్పించడం జరిగినది అర్చకులు శ్రీనివాసుల ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో మానంగా తీర్చిదిద్దారు. మనుబోలు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

మురుగళ్ల చెరువులో చేపల వలలను తొలగించడం దుర్మార్గం



విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: మురుగళ్ల చెరువులో చేపల రక్షణకు వేసుకున్న వలలను తొలగించడం దుర్మార్గచర్యలను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజవర్గం ఆత్మకూరు రూరల్ మండలం మొరగళ్ళ గ్రామంలో నిరుపేద దళితులు మాదిగ సామాజిక వర్గానికి చెందిన 70 కుటుంబాల వారు పంచాయతీ అనుమతితో 2021 సంవత్సరంలో ఆ గ్రామంలో ఉన్న చెరువు మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేసుకొని పంచాయతీకి లీజు చెల్లించుకుంటూ చెరువులో చేపలుపట్టుకుని జీవిస్తున్నారని గత ఐదు సంవత్సరాలుగా సభ్యులు చట్ట ప్రకారంగా సొసైటీ నిబంధనలకు అనుకూలంగా సొసైటీని నడుపుకుంటూ ఉన్నారు. ఈ సంవత్సరం కూడా సభ్యులందరూ భాగాలు వేసుకొని సుమారు 8 లక్షల విలువైన చేపపిల్లలను వదులుకొని ఉన్నారని దీన్ని జీర్ణించుకోలేని ఆ గ్రామ అధికార పార్టీ అగ్ర కులాల వారు మంత్రి దగ్గరకు వెళ్లి మురగళ్ళ సొసైటీని రద్దు చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరడం జరిగింది అందులకు మంత్రి సొసైటీని రద్దు చేయడం కుదరదని చెప్పడంతో అలాగైతే చేపల పల రక్షణకు వేసిన వలలను తీసేయాలని పట్టుబట్టారు స్థానిక నాయకుల మాటలు తో మంత్రి మత్స్యశాఖ జిల్లా అధికారులపై ఒత్తిడి తేవడంతో మత్స్యశాఖ జేడీ సొసైటీ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఎలాగైనా వలలు తీసేయాలని సభ్యులను భయ భయభ్రాంతు లకు గురి చేసాడని సభ్యుల మాట వినకపోవడంతో 24 తేదీ ఏకపజామున 4 గంటలకు ఎలాంటి సమాచారం లేకుండా చెరువు రక్షణ వలలను తొలగించడం దుర్మార్గమని అన్నారు. అలాగే గ్రామంలో గతంలో దళితులను చెప్పుతో కొట్టిన కేసులో ఆ గ్రామంలో ఉన్న అగ్రవర్ణాలు కమ్మ సామాజ వర్గానికి చెందిన వారిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు పెట్టి ఉన్నారనిఆ కేప్రచురణార్థంమురుగళ్ల చెరువులో చేపల రక్షణకు వేసుకున్న వలలను తొలగించడం దుర్మార్గంచర్యలను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. అని రమేష్ అన్నారు. సామాజిక వివక్ష కే కాకుండా ఈ రకంగావారి కడుపుమీదకొట్టడం బాధాకరం బాధాకరం అని అన్నారు. వీరి సమస్యను ఎస్సీ ఎస్టీ కమిషన్ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసులు కట్టి వారి పైన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, మంగళపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ను పరిశీలించిన జెసి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు మండలం పైనాపురం గ్రామంలో జరుగుతున్న భూములరీ సర్వే ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ తెలిపారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రీ సర్వే లో భాగంగా జరుగుతున్న సర్వే ను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. రైతుల యొక్క పట్టా భూములకు సంబంధించి జారీ చేసిన జి టి నోటీసులు, రైతుల హాజరు, సర్వే పనులను పరిశీలించారు. అలాగే సముద్రం కోతకు గురైనా పట్టా భూములను కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సర్వే బృందాలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, డిఎస్ఎల్ఓ. నాగ శేఖర్, ఐఎస్ రఘురామరాజు, డిఐఎస్ రాము, ఆర్ఎస్‌డిటి శ్రీనివాసులు, రీసర్వే సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు మెడికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కావలి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం దివ్యాంగులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. వారికి అ వసరమైన పరీక్షలు నిర్వహించడమైనది. ఈ క్యాంపుకు సుమారు 120 మంది అభ్యర్థులు హాజరైనారు. ఈ 120 మందిలో 46 మందికి ఉపకరణములు తప్పనిసరిగా అవసరము అయినందువలన జిల్లా అధికారులు వారి పేర్లు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. సదరు లబ్ధిదారులకు ప్రకటించిన తేదీలో వారికి సంబంధించిన అవసర మైన ఉపకరణములు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా డిజేబుల్ డిపార్ట్మెంట్ నుండి హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ అయ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి సూపరింటెండెంట్ డి.సంధ్యారాణి డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ సెల్ నుండి డి దేవి మరియు వెంకటాచలం సియాసి నుండి రామాంజనేయులు మరియు శృతి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచండి: మేయర్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: మార్చి నెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ జూనియర్ కళాశాల ల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ మున్సిపల్ జూనియర్ కళాశాలల విద్యార్థులు 284 మందికి పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ గురువారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా మున్సిపల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు.

మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో 'ప్రధానమంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యోజన' పథకం ద్వారా ఎంపిక అయిన 16 మంది ఎస్సీ సోదర సోదరీమణులకు 35 లక్షల రూపాయల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడ్డ ఎస్సీ సోదర సోదరీమణులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆచరణలో నిరూపిస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదుని కొనియాడారు. స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నాగరాజ కుమారి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి మండల నాయకులు ఇంతా మల్లారెడ్డి, బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రావెళ్ల వీరేంద్రనాయుడు, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వెలుగు సిసిలు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన రెడ్ క్రాస్ భవన్‌లో ఉత్తేజ ఉత్సాహాలతో కొనసాగుతున్న జాతీయ సైన్స్ దినోత్సవ పోటీలలో భాగంగా ఈరోజు వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఎగ్జిబిట్స్) విజయవంతం ఫిబ్రవరి 28వ తేది దేశవ్యాప్తంగా జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేది నుండి 26 తేది వరకు వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం సందేశాత్మక పాటలు వ్యక్తిగత, బృంద నృత్య పోటీలు జరుగగా గురువారం ఉదయం 10.00 గంటల నుండి వైజ్ఞానిక ప్రదర్శనల పోటీ జరిగింది. వర్కింగ్ మోడల్స్ ను 6, 7 తరగతులు జూనియర్స్ విభాగంలో, 8,9,10 తరగతులు సీనియర్స్ విభాగంలో నిర్వహించారు. చీనాబ్ బ్రిడ్జి, సోలార్ కారు, చంద్రయాన్ -3, ఫోటో సింథసిస్ - కిరణజన్య సంయోగక్రియ, సేవ్ ఎర్త్ - సేవ్ లైఫ్ వంటి అంశాలపై 26 స్కూల్స్ నుండి 32 ప్రదర్శనలు పోటీకి వచ్చాయి కావలి పట్టణంలోని వైద్యులు డా. టి.రమ్య, డా. జి.మాలిని, డా. ఈ. వెంకటేష్, డా. ఎం.వి. లక్ష్మీనారాయణమ్మ, డా. అనూషారెడ్డి, ఈ ప్రదర్శనలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు, డా. బెజవాడ. రవికుమార్ మాట్లాడుతూ 'సైన్స్ దినోత్సవ పోటీల నిర్వహణ విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించడానికే అన్నారు జేవీవీ సభ్యులు, గాయకులు, రామచంద్రయ్య, రమణయ్య జనవిజ్ఞాన వేదిక సందేశాత్మక గీతాలను ఆలపించి ఉత్సాహాన్ని కలిగించారు ! ప్రదర్శన తదనంతరము విద్యార్థులు రెడ్ క్రాస్ యొక్క రక్త నిధిని సందర్శించి, రెడ్ క్రాస్ ఆశయాలను తెలుసుకోవడం జరిగింది. జనవిజ్ఞానవేదిక పట్టణాధ్యక్షులు, తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి, టి. సుబ్బరామశర్మ ,రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్, బి.హరనారపరెడ్డి, జాయింట్ సెక్రటరి సి. శారద, ఎస్ కె ఖాదర్ భాషా, ఎంవీన్. ప్రసాదరావు, సి.కల్లయ్య, కందికట్ల. నారాయణ ,కె . జాన్ తదితర సభ్యులు వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణలో పాల్గొన్నారు ! రేపు , శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి జాతీయ సైన్స్ దినోత్సవం 'విచిత్ర వేషధారణ పోటీ' తో, ప్రారంభమౌతుందని అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, కార్యదర్శి, జి.హరనాథ్ తెలుపుతూ కావలి పట్టణ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు, పెన్షనర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, రేపు సైన్స్ దినోత్సవం సమావేశంలో ఈ వారోత్సవ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని జనవిజ్ఞానవేదిక కార్యవర్గం పిలుపునిచ్చింది.

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలో జరుగుతున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విశేష సేవలు యితర ధార్మిక కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి వివరించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేశవరావు, సభ్యులు కళ్యాణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ డేను జయప్రదం చేయండి

కావలి టైలర్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర-కావలి: ఫిబ్రవరి 28 టైలర్స్ డే సందర్భంగా కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా జరుపుతున్నామని ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణంలో ఉన్నటువంటి టైలర్లు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కావలి టైలర్ అసోసియేషన్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ నందు కావలి టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యం రమేష్, సెక్రటరీ షేక్ రెహమాన్ ట్రెజరర్ పి వేణు సలహాదారులు షేక్ రఫీ మాట్లాడుతూ కావలి టైలర్స్ అసోసియేషన్ ఏర్పడి 32 సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి ఏఏఎస్ కళ్యాణ్ మండపం వరకు జరుగునని అనంతరం టైలర్స్ డే సభ జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ కావలి ఇంచార్జ్ అలహరి సుధాకర్ పాల్గొంటారన్నారు. అలానే ఉన్నతాధికారులు ఆర్డిఓ వంశీకృష్ణ, డిఎస్పి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. టైలర్స్ వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం టైలర్స్ కు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. అలానే ప్రభుత్వ స్కూల్కు ఇచ్చే యూనిఫాంలను కూడా రెడీమేడ్స్ కంపెనీస్ కు ఇవ్వకుండా మాలాంటి టైలర్స్ కి ఇస్తే జీవనోపాధిని కలిగించినట్లు అవుతుందన్నారు. అలానే టైలర్ వృత్తిలో ఉండే వాళ్లందరూ కూడా పేదవారేనని మా అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి టైలర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. అలానే టైలర్స్ అసోసియేషన్ కు కమ్యూనిటీ భవనాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అలానే టైలర్స్ వృత్తిలో చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పులు, కంటి వ్యాధులు వస్తున్నాయని మాకు 45 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు అల్తాఫ్, రెహమాన్, రసూల్, జమీర్, లక్ష్మయ్య, బద్రీనాథ్, సిరాజ్, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

సముద్రానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీన రాత్రి జాగరణ చేసిన భక్తులు గురువారం ఉదయం తెల్లవారుజాము నుండి కృష్ణపట్నం సముద్ర తీరంలో సముద్ర స్నానాలు ఆచరించారు. ముత్తుకూరు, వెంకటాచలం, నెల్లూరు రూరల్ మండలాల నుండి భక్తులు ఈ సముద్ర తీరానికి వచ్చి స్నానాలు ఆచరించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా విషపట్నం పోర్టు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, సిఐ రవి నాయకులు సముద్రం వద్ద భద్రత ఏర్పాట్లు చేశారు. అలాగే గచీ ఈత కాలనీ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.